RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 10 మార్చి 2025
quicktodaynews.com

పెద్దోళ్లకు మేము అడ్డురాం?

పెద్దోళ్లకు మేము అడ్డురాం?

పేదవాళ్లు పూరి గుడిసెలు వేస్తే పీకేస్తాం!

పరవాడ రెవెన్యూ అధికారుల ఇష్టారాజ్యం!

ప్రభుత్వ భూముల్లో భారీగా అక్రమ నిర్మాణాలు

విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో(క్విక్ టుడే న్యూస్):

అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన. పరవాడ రెవిన్యూ వ్యవస్థ తీరిపై సర్వత్రా నిరసన వ్యక్తంమండలంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటే రెవెన్యూ అధికార నౌకరి లు మాత్రం బాహుబలి 1,2 సినిమా చూపిస్తూ ఉంటారు ఎందుకంటే వీళ్ళకి పెద్దోలు భూముల ఆక్ర మించుకుంటే లక్షలాది పైకాలు ఇనాములుగా అందిస్తారు అందుకే . పెద్దోలు భూ ఆక్రమణకు పాల్పడితే పెద్దోడు మీద ప్రేమతో పబ్లిక్ సర్వెంట్స్ చూస్తూ ఉండడం తప్ప మొక్కుబడిగా సర్వే నెంబర్ సినిమా ఫ్లెక్సీలు పెట్టడం వంటవి చేస్తూ ఉంటారు. వీరి మీద ప్రేమతో గాలి గాంధరుడు విహారయాత్రకు ఫ్లెక్సీలు తీసుకెళ్తుంటాడు. అదే పేదవాడు పూరిగుడిసె గాని చిన్నపాటి బతకడానికి షాపును గాని ఏర్పాటు చేసుకుంటే సమరసింహారెడ్డి అవతారెంతుతారు ఎత్తి వాటిని పీకేస్తారు. గొంతు గళం విప్పితే బక్షక బటుల ద్వారా వాయినాలు ఇప్పిస్తారు నిజం నిప్పులాంటిది అని ప్రశ్నిస్తే కుర్చీల అధికారాన్ని అడ్డం పెట్టుకొని మా రాజ్యం మా ఇష్టం అని అంటారు మహానీయు లైన కవి గారిని ,అడిగితే మా ఇష్టం అంటారు . మండలాధి కారులు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ పరిపాలన అధికారూలకి కూడా భయపడరు. పరవాడ మండల సిబ్బంది గుండె నిబ్బరముగా బరితెగించారనీ అందరికీ తెలిసిందే.పరవాడ మండల అధికారుల లీలలు పై ఏసీబీ కేసులు పెట్టిన తమకు భయం లేదని అంటూ అక్రమ ఆస్తులు కూడగొట్టుకోవడంలోనే దృష్టి పెడుతున్నారు తప్ప నిజంగా నిజాయితీగా నౌకరిలు పనిచేయడం ఎప్పుడో మర్చిపోయారు. ప్రభుత్వ భూములలో ఆక్రమాలకు బోర్డులు పెడుతున్నామని అంటూ డిజిటల్ బ్యానర్ ఫ్లెక్సీలు తయారుచేసి వాటిపై స్కెచ్ పెన్ తో రాసి ఫోటో తీసుకున్న తర్వాత అక్కడి నుండి బోర్డులు మాయం చేస్తున్నారు. ఇది పరవాడ మండలాధికారులుకు భూ అక్రమాలపై కోర్టులో కేసులు పడిన సీమ చిటిక్కు మైన భయం లేదు. ఇటీవల మండలంలోని బీసీ కాలనీ వెన్నెల పాలెం కాలనీ, పెదముసిడివాడ, చీపురుపల్లి, కలపాక ,పి బోనంగి, లంకెలపాలెం గ్రామాల్లో భారీగా అక్రమాలు జరిగిన పట్టించుకోలేదు, పత్రికా విలేకరులపై ప్రజలను తిరుగుబాటు చేసే విధంగా బుసలు కొట్టేస్తున్నారు తొత్తుగా మారిన గాన గాంధర్వులకు మాత్రం చేతులు తడుపుతున్నారు ఈమాత్రం చేతులు తుడవడంతోనే మేమంతా సీనియర్ సిటిజన్స్ లేరని మేమే పెద్ద గంధర్వులుమని గొప్పలు చెప్పుకుంటూ నెయ్యికి బురద బెల్లానికి కక్కుర్తి పడుతున్నారు. ఇలాంటి వారి వలన నిజమైన పత్రిక విలేకరులకు భయపడేపరిస్థితిలో దాపరించే ప్రమాదం ఉందని గుసగుసలాడుతున్నారు పరవాడ మండల కేంద్రంలో అక్రమాలకు పాల్పడుతున్న కొందరు గాన గంధర్వులపై ఫిర్యాదులు వెళ్లిన గంధర్వ యాజమాన్యాలు మాత్రం వాకాబులు తీసుకోరు మా గంధర్వులు అంతే అంటూ వారికి మరిన్ని అక్రమాలకు ప్రోత్సహి స్తున్నారు. ఇటీవల విలేకరి ముసుగులో కూడా రెవెన్యూ అధికా రులతో కుడి కొందరు కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి అక్రమాలకు పాల్పడిన గ్రావెల్ తవ్వకాలు చేపట్టిన వారికి కూడా మండలాధికారులు అండగా నిలిచారు. ప్రభుత్వ భూములు ఆక్రమణ గురైతే ప్రశ్నించాల్సిన ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు వారు కూడా వారి అనుచరులతో ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని ప్రభుత్వ ఆస్తులు కొల్లగొడుతున్నారు. ఇప్పటికైనా పరవాడ మండలాధికారులు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరిపై కూటమి అధినేత తగిన విచారణ జరిపించి వారికి కఠిన శిక్షలు వేసే విధంగా చూసి ప్రభుత్వ భూములు ఆక్రమణంలో తొలగించే విధంగా చూడాలని పలువురు పార్టీ నాయకులు కోరుతున్నారు.

డబ్బులు ముడితే గ్రీన్ సిగ్నల్?

ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు, కబ్జాలు!

అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులు!

కూటమి ప్రభుత్వంలో శతమానం భవతి వీక్షిస్తున్నసచివాలయ నౌకరి

దానిని అనుసరిస్తున్న ఇరిగేషన్ అధికారి

విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో(క్విక్ టుడే న్యూస్):

అనకాపల్లి జిల్లా మనపాక మండలం మనల్ని ఎవడ్రా ఆపేది అన్న చందంగా తయారైంది రెవెన్యూ ఉద్యోగుల పరిస్థితి గత ప్రభుత్వంలో అక్రమాలు భూకబ్జాలు అక్రమ కట్టడాలు చూసిన పేదవారు మంచి రోజులు వస్తాయా అని ఆశపడ్డ ఆశలు కూడా ఆవిరైపోతున్నాయి. పేదవాడు ఇల్లు ఇల్లు కట్టుకోవాలని కోరిక తీరక ముందే, అక్రమార్కులు దొడ్డిదారిన ప్రభుత్వ భూములలో పునాదులు లేపేస్తున్నారు, ఈ తంతు సాగుతున్నదంతా రెవెన్యూ కనుషనల్లోనే,, కాసులు చెల్లిస్తే చాలు రెవెన్యూ అధికారులకు టోల్గేట్ కట్టినట్లే, రహస్యంగా సాగుతున్న ఈ తంతుపై సమగ్ర వివరాలు. ప్రభుత్వం చెబుతున్న మాటలు మాత్రం పేదవాడికి న్యాయం చేయాలని, కానీ మునగపాక మండలంలో జరుగు తున్నది మాత్రం పేదోడికి ఒక న్యాయం పెద్దోడికి ఒక న్యాయం అన్న చందంగా తయారయింది.ప్రభుత్వ ఆశయాలకు రెవెన్యూ అధికారులే తూట్లు పెడుతున్నారు. ప్రభుత్వ భూముల్లో ఇల్లు కట్టు కోవాలంటే రెవెన్యూ కార్యాలయంలోని ఒక చిన్న స్థాయి అధికారి చక్రం తిప్పుందినట్లుగా రెవెన్యూ అధికారులే గుసగుసలాడుకుం టున్నారు. అనకాపల్లి జిల్లా. మునగపాక మండల గ్రామాల్లో. ప్రభుత్వ భూముల్లో ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే ఎటువంటి నిబంధనలు అవసరం లేదు. రెవెన్యూ అధికారులతో మంచిగా ఉంటే సరిపోతుంది . ఉదాసీనంగా ఉంటారు అన్న నమ్మకం భూకబ్జాదారుల్లో బలంగా పెరి గిపోయింది. అందుకే ఎవరు ఎంత కావాలంటే అంత కట్టుకోవచ్చు ఎవరైనా ఇల్లు కట్టుకోవాలంటే కట్టుకోవచ్చు కానీ రెవిన్యూ అధికారులతో లెక్కల డబ్బులు సరిపెట్టు కున్నాకే గ్రీన్ సిగ్నల్ వస్తుంది. డబ్బులు చెల్లించలేని పేదవాడు కట్టుకునేందుకు ప్రయత్నిస్తే ఆక్రమ ముసుగులో కూల్చివేతలే. పేదవారి ముసుగులో డబ్బులు చెల్లిస్తే, పర్లేదు నాలుగైదు గృహాలైన నిర్మించుకోవచ్చు అవకాశం ఉంటే పట్టాలు మంజూరు కూడా చేయిస్తారు. అవ్వచ్చు పేదవాడు అయితే మాత్రం ఉండడానికి చిన్న గూడు కట్టుకుంటే వెంటనే రెవెన్యూ సిబ్బందులు వెళ్లి పీకేస్తారు. ఎవడైనా పేదవాడు నోరు తెరిచి అడిగితే కక్ష సాధింపులు అన్యాయంగా కేసులు తప్పవు.

మునగపాక మండలంలోని పల్లపు ఆనందపురం గ్రామం ప్రభుత్వ కాలువ స్థలములో అక్రమ నిర్మాణం దర్జాగా చేపడుతున్న అధికారులు అటువైపు కూడా చూడటం విమర్శలకు ఫిర్యాదు చేసి నప్పటికీ ఇటువంటి ప్రయోజనం ఉండటం లేదని ప్రజలు వాపోతున్నారు. పేదల నివాస గృహాల ముసుగులో ఇళ్ల నిర్మాణం చేపట్టి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. పీజిఆర్ఎస్ కంప్లైంట్లు నమోదు అవుతున్న వీఆర్వోలు క్షేత్రస్థాయి పరిశీలన జరపకుండా కాలయాపన చేస్తున్నారు. సర్వే నెంబరు. 67-23 క్రాసింగ్ సమీపంలో సిమెంట్ రేకులతో నిర్మాణం సాగుతున్న అధికారులు అటువైపు కూడా వెళ్లరు. ఎండకి వానకి ప్రాణం తట్టుకోలేక ఒక వృద్ధురాలు చిన్న షెడ్డు వేసుకుంటే నిర్దాక్షిణ్యంగా మాత్రం కూల్చివేయటం దారుణమని సర్వత్రా విమర్శలను వస్తున్నాయి.మండల కేంద్రమైన పల్లపు ఆనందపురం ప్రభుత్వ కాలువ సర్వే నెంబరు 64 లో సుమారు రెండు ఎకరాల 55 సెంట్లు, లో ఒక కూటమి పార్టీ లీడర్ నాయకుడు అని చెప్పుకొని తిరుగుతున్న పెత్తందొర మూడు రంగులు కండువా ముసుగులో ప్రభుత్వ స్థలములో అక్రమ నిర్మాణం చేపడుతున్నా ఆ ఏరియా విఆర్ఓ బాగా ముడుపులు లో మునిగిపోయాడని విమర్శలు విన వొస్తున్నాయి. తిలాపాపం తలా పిలికెడు అన్న చందంగా రెవెన్యూ అధికారుల ఉద్యోగుల పరిస్థితి తయారయిందని నన్ను సమాచారం రెవెన్యూ ఉన్నతాధికారులకు చేరకముందే అధికారులు వారి ప్రవర్తనను సరిచేసుకొని పేదవారికి న్యాయం చేయవలసిన అవసరం ఉంది. రెవెన్యూ అధికారులను అడ్డం పెట్టుకొని బ్రోకర్లు ముసుగులో ప్రజల నుంచి డబ్బులు దండుకుంటున్న వారి వివరాలు సేకరించి కట్టడి చేయకపోతే పాలు కాక తప్పదు. ఇప్పటికే అక్రమ నిర్మాణాలు చేపట్టే వారి వద్ద నుండి ఒక బ్రోకర్ తెలివిగా వ్యవహారాల చక్కబెడుతూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నట్లుగా రెవెన్యూ శాఖలోనే విమర్శలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంటి దొంగ నేశ్వరుడైన పట్టలేడు అన్నసందంగా ఉద్యోగ ముసుగులో మామూలుగా చేస్తున్న వ్యక్తి పైన ఆ శాఖ అధికారులు దృష్టిసారిం చవలసిన అవసరం ఉంది.